వెల్లువెత్తిన అభిమానం

◆ ఎమ్మెల్యేవి జయుడుకుశు భాకాంక్షలు ◆ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికిఅభి నందనలు

◆ మర్యాదపూర్వకంగాక లిసినబీ ఆర్ఎస్శ్రేణులు ◆ ఎమ్మెల్సీ,ఎ మ్మెల్యేనుగ జమాల,శా లువాలతో సన్మానం

ఎమ్మెల్యే విజయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న యువకులు

ఎమ్మెల్యే విజయుడును కలిసిన కుర్వ పల్లయ్య దంపతులు

ఎమ్మెల్యేకు పూలబొకే అందజేస్తున్న ఉండవెల్లి బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే విజయుడిని సన్మానిస్తున్న ఎర్రవల్లి బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ చల్లా ఇంటి వద్ద మానవపాడు కార్యకర్తలు, నాయకులు

అలంపూర్, డిసెంబర్ 4: బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును సోమవారం బీఆర్ఎస్ నాయకుడు కుర్వపల్లయ్య ప్రేమలత దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ చల్లాను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కేశవరం మాజీ సర్పంచ్ ఠాగూర్కృష్ణ, గోవిందు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

ఉండవెల్లి, డిసెంబర్ 4: అలంపూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మోజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే విజయుడును ప్రాగటూర్ బీఆర్ఎస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన ప్రతికార్యకర్తకు అండగా ఉంటానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని కలిసి శాలవా, పూలమాలతో సన్మానించారు. అలాగే మండలంలోని తక్కశిల, కంచుపాడు, మారమునగాల, బైరాపురం, బస్వాపురం, పుల్లూరు, కలుగొట్ల, బొంకూరు, ఇటిక్యాలపాడు నాయకులు కలిసి సన్మనించారు.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానిస్తున్న కార్యకర్తలు

గజమాలతో ఘనసన్మానం

వడ్డేపల్లి, డిసెంబర్ 4: బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడంపై బీఆర్ఎస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ జెడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు నాయకత్వంలో రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఎమ్మెల్సీ చల్లా నివాసానికి చేరుకొని ఎమ్మెల్యేగా ఎన్నికైన విజయుడు, చల్లా వెంకట్రామిరెడ్డిని గజమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ విజయానికి కృషిచేసిన వడ్డేపల్లి, రాజోళి మండల నాయకులకు చల్లా వెంకట్రామిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్గౌడ్, కౌన్సిలర్ అజయ్కుమార్, ముండ్లదిన్నె, సర్పంచ్ మహేశ్వర్రెడ్డి, రాజోళి ఉపసర్పంచ్ గోపాల్, నాయకులు జగదీశ్వర్రెడ్డి, వెంకటేశ్, ధర్మ, కోటి, మాదన్న, పెద్దయ్య, బీచుపల్లి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని గజమాలతో సన్మానిస్తున్న వడ్డేపల్లి, రాజోళి మండలాల నాయకులు

విజయుడుకి శుభాకాంక్షల వెల్లువ

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 4: అలంపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన విజయుడును ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసిన నాయకులు

మానవపాడు, డిసెంబర్ 4: అలంపూర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన విజయుడుకి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం మండలంలోని మానవపాడు, అమరవాయి, కొర్విపాడు, బోరవెల్లి, కలుకుంట్ల, పల్లెపాడు, పోతులపాడుకు చెందిన నాయకులు తమ కార్యకర్తలతో కలసి వాహనాల్లో కర్నూలోని ఎమ్మెల్సీ చల్లా ఇంటికెళ్లి ఎమ్మెల్సీ, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే విజయుడికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకుల రాకతో ఎమ్మెల్సీ చల్లా ఇల్లు కిక్కిరిసిపోయింది. మండల కేంద్రానికి చెందిన ముస్లింలు, దామోదర్రెడ్డి, వెంకట్రాముడు, హరి నాథరెడ్డి, మల్లికార్జున్రెడ్డి, కాంతారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండ్లకు శుభాకాంక్షలు

గద్వాల అర్బన్, డిసెంబర్ 4: గద్వాల అసెంబ్లీ నియోజకవర్గానికి రెండో దఫా ఎమ్మెల్యేగా ఎన్నికైన బండ్ల కృష్ణమోహన్రెడ్డిని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రజా, విద్యార్థి, కుల, రాజకీయ నాయకులతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువా, పూలమాలతో సన్మానించారు. సన్మానించినవారిలో ఇర్కిచేడు మల్లారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, గంగాధర్రెడ్డి, రమేశ్, లక్ష్మణ్, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

ఎన్నికలసా మగ్రిని భద్రపరిచాం

◆ కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, డిసెంబర్ 4: అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో జిల్లాకు సంబంధించిన కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్లను కలెక్టరేట్ ఆవరణలోని గోడౌన్లో భద్రపర్చామని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన సీయూ, బీయూ, వీవీప్యాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లో వరుసక్రమంలో ఉంచి సీల్ వేశామని పేర్కొన్నారు. వీటికి భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ, తాసీల్దార్ నరేందర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలను భద్రపరిచే కేంద్రం వద్ద కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఇతర అధికారులు

ఆలయాల్లో కార్తీకశోభ

గద్వాలటౌన్, డిసెంబర్ 4: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆలయాలన్నీ కార్తీకశోభను సంతరించుకున్నాయి. సోమవారం నదీఅగ్రహారంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారుదీరారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని పల్లకీపై ఊరేగించారు. ఉత్సమమూర్తులను ఊయలపై ఉంచి ఉంజాల సేవ నిర్వహించారు. మహామంగళహారతితో పూజా కార్యక్రమాలను ముగించారు.

వైభవంగా బిల్వార్చన

అయిజ, డిసెంబర్ 4: పట్టణంలోని భ్రమరాంభిక, గుంత రామలింగేశ్వరస్వామి ఆలయంలో పరమశివుడికి బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పరమశివుడికి అభిషేకం, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 7 గంటలకు పరమశివుడికి బిల్వార్చన నిర్వహించారు. సదాశివుడికి మారేడు దళాలు అంటే అత్యంత ప్రీతికరమని అర్చకులు తెలిపారు. బిల్వార్చన సేవను పురస్కరించుకొని భక్తులు ఆలయానికి చేరుకొని పరమశివుడికి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలను వెలిగించారు.

నదీఅగ్రహారంలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

అయిజలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MOHAMMED ZAHOOR** S/o **MOHAMMED YOUSUF,** Aged 40 years, R/o H.No.6-3-43/4/B/5/A, Hanumanpura, Mahabubnagar Town & Dist., T.S. - 509001, My old name is **SYED ZAHOOR** S/o **SYED YOUSUF,** I have changed my name as **MOHAMMED ZAHOOR** S/o **MOHAMMED YOUSUF.**

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794